ఓమ్.

పరబ్రహ్మణేనమః.

ప్రాచీన ధర్మశాస్త్ర గ్రంథాములనుండి

సంగ్రహింపఁబడిన,

ఆబ్దిక శ్రాద్ధ విధి.

ఇది,

శ్రీ బృందావన పట్టణ నివాసులైన

చెల్లా నాగలింగశాస్త్రులవారి పుత్రుఁడగు

లక్ష్మీనృసింహశాస్త్రిచే

ఆంధ్రతాత్పర్య సహితముగా వ్రాయఁబడి

కావూరి రంగయ్యశాస్త్రులవారిచే సరిచూడఁబడి,

స్వకీయ

శ్రీఆర్యానందముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

మచిలీపట్టణము.

మొదటికూర్పు - 250 - ప్రతులు.

దీనివెల 0—2—0

1917.



శ్రీహయగ్రీవాయనమః.

ఆబ్దికవిధి.



శ్లో॥ దంతధావనమభ్యంగం నఖకేశనికృంతనం।
కర్తాకుర్వీతపూర్వేద్యు ర్భోక్తాచైవపరేహని॥ ౧॥

తా॥ పండ్లుతోముకొనుట, తలంటుకొనుట, గోళ్లుతీసికొనుట, వపనముచేయించుకొనుట, యీకృత్యములు ఆబ్దికమునకు పూర్వదినమందు కర్తచేయవలయుననియు ఆబ్దికమునకు పరదినమందు భోక్తచేయవలయుననియు చెప్పిరి.

శ్లో॥ ఆమశ్రాద్ధంతుపూర్వాహ్ణే ఏకోద్దిష్టంతుమధ్యమే।
పార్వణంచాపరాహ్ణేస్యా త్ప్రాతర్వృద్ధినిమిత్తకమ్॥ ౨॥

తా॥ ఆమశ్రాద్ధము పూర్వాహ్ణమునందు (అనఁగా రెండుఁజాములకు పూర్వము) చేయవలయును. ఏకోద్దిష్టము మధ్యాహ్నకాలంబున జేయవలయును. అన్నముచేనాచరింపఁబడు ఆబ్దికములను రెండుజాములకుపైని జేయవలయును. అదియేవిధమనగా. అహ్నాదుండు అహః ప్రమాణము నయిదుభాగములుచేసి రెండవభాగములో ఆమశ్రాద్ధము మూడవభాగములో ఏకోద్దిష్టము నాల్గవభాగములో నన్నశ్రాద్ధ మాచరింపవలయును, ఇట్లు ప్రాతఃకాలము మొదలు క్రమంబున వృద్ధిగాజెప్పఁబడినది.

శ్లో॥ మృతాహంచసపిండంచ గయాశ్రాద్ధంమహాలయం।
ఆపన్నోపినకుర్వీత శ్రాద్ధమామేనకర్హిచిత్॥ 3॥

తా॥ ప్రత్యాబ్దికము, సపిండీకరణము, గయాశ్రాద్ధము, మహాలయశ్రాద్ధము, యీశ్రాద్ధములను తానెంత యాపత్తులోనుండినను ఆమపదార్థముచే జేయఁగూడదు. అన్నశ్రాద్ధముగా జేయవలయును.

శ్లో॥ దంతధావనతాంబూలం క్షౌరాభ్యంగమభోజనం।
రత్యౌషధపరాన్నంచ శ్రాద్ధకర్తావివర్జయేత్॥ ౪॥

తా॥ పండ్లుతోముకొనుట, తాంబూలమువేసికొనుట, క్షౌరము, అభ్యంగనము, భోజనము చేయకుండుట, సంభోగము, ఔషధము, ఇతరులయన్నము, భుజించుట, యీ కృత్యములను శ్రాద్ధమును పెట్టుయజమానుఁడు ఆబ్దికదినంబున విడువవలయును.

శ్లో॥ పునర్భోజనమధ్వానం భారాధ్యయనసంగమం।
దానంప్రతిగ్రహం హోమం శ్రాద్ధభోక్తాష్టవర్జయేత్॥ ౫॥

తా॥ శ్రాద్ధమునందు భోక్తగానుండ నట్టి పురుషుండు శ్రాద్ధదినమునందు రెండవ సారి భుజించుట, మార్గంబునసడచుట, బరువుమోయుట, అధ్యయనముజేయుట, సంభోగము, దానమిచ్చుట, దానముపుచ్చుకొనుట, హోమముశేయుట, ఈయెనిమిది కృత్యము లను విడువవలయును.

శ్లో॥ ముక్తకచ్ఛాతు యానారీముక్తకేశ త్వైవ చ।
హసంతీపచతిశ్రాద్ధేనిరాశాః పితరోగతాః॥ ౬॥

తా॥ స్త్రీవస్త్రవిహీనముగాగాని తలవెండ్రుకలను ముడివేసకొనకగాని నవ్వుచు గాని వంటజేసినయెడల పితృదేవతులు ఆశారహితులై వెళ్ళిపోదురు.

శ్లో॥ ఆమంత్రితస్తుయో విప్రోభోక్తుమన్యత్రగచ్ఛతి।
నరకానాంశతంప్రాప్య చండాలేష్వభిజాయతే॥ ౭॥

తా॥ ఏబ్రాహ్మణుఁడు శ్రాద్ధమునకు భోక్తగానియమింపఁబడి తిరిగి మఱియొక ప్రదేశమునకు భుజించుటకు వెళ్ళునో అట్టివాడు నూఱునరకముల ననుభవించి పిమ్మట చండాల వంశమునందు బుట్టును.

శ్లో॥ నిమంత్రణంకారయిత్వా నివారయతియోద్విజం।
బ్రహ్మహత్యామవాప్నోతి శూద్రయోనౌచజాయతే॥ ౮॥

తా॥ శ్రాద్ధకర్తయొక బ్రాహ్మణునిభోక్తగా నియమించి తిరిగి వద్దనిచెప్పినేని యతఁడు బ్రహ్మహత్యాదోషమునుబొంది జన్మానంతరంబున శూద్రవంశమునందుబుట్టును.

శ్లో॥ నిమంత్రితశ్చిరస్యైవ కుర్యాచ్ఛ్రాద్ధేవిలంబనం।
చిరకాలంభవేద్ద్రోహీపచ్యతే నరకాగ్నినా॥ ౯॥

ఆబ్దికవిధి.

తా॥ శ్రాద్ధమునందు భోక్తగానియమింపఁబడినవాఁడు వ్యర్థముగా దిరుగుచు చాలాసేపు యాలస్యముజేసినయెడల అట్టివాఁడు ద్రోహముచేసినవాఁడై నరకమందైన యగ్నిచే దహింపఁబడును.

శ్లో॥ శ్రాద్ధేగ్రాహ్యాస్త్రయస్సాగ్రాః కుశాస్స్యుష్షోడశాంగుళాః।
ద్విమూలమేకతఃకుర్యాత్పవిత్రం చాగ్రమేకతః॥ ౧౦॥

తా॥ శ్రాద్ధమునందుపవిత్రము నిమిత్తము పదియారంగుళములుపొడవుగల మూఁడు దర్భలను తీసికొని వానిలో రెండుదర్భల మొదళ్ళు యొకప్రక్కకు నొకదర్భయొక్క మొదలు మఱియొకప్రక్కకు నుండులాగున సమయముగానుంచి ముడిఒక యంగుళము పొడవుండునట్లుగాను ముడిక్రిందవలయము రెండంగుళము లుండునట్లుగాను ముడిపైని కొనలు నాలుగంగుళములు పొడవుండునట్లుగాను పవిత్రమును కట్టవలయును.

శ్లో॥ ద్వ్యంగుళంమూలవలయం గ్రంథిరేకాంగుళంతథా।
చతురంగుళమగ్రం స్యాత్పవిత్రస్యప్రమాణకమ్॥ ౧౧॥

తా॥ శ్రాద్ధమును ప్రారంభించుటకు సంకల్పముజేయునప్పుడు ధరించిన దర్భలను బ్రాహ్మణపాదప్రక్షాళనముజేసిన పిమ్మట విడిచిపెట్టవలయును పిమ్మట అర్చనజేయుటకు ముందుగా ధరించినదర్భలను శ్రాద్ధాంతమునందు విడువవలయును ఈదర్భల విసర్జన విషయమై యజుర్వేదులకు నారుస్థలములు చెప్పిరి. ఋగ్వేదులకు రెండుస్థలములనియుచెప్పఁబడును. వీనివిషయమైనాచే వ్రాయఁబడినయాజుష స్మార్తానుక్రమణికయందుఁ జూడదగును.

శ్లో॥ సంకల్పాదౌచయేదర్భాస్త్యాజ్యా విప్రాంఘ్రిశోధనే।
అర్చనాదౌధృతాయేచత్యాజ్యా శ్శ్రాద్ధవిసర్జనే॥ ౧౨॥
త్యాగేషట్సుపవిత్రాణి యజుషాంశ్రాద్ధకర్మణి।
బహ్వృచానాం ద్వయోశ్చైవవిధిరేషఉదాహృతః॥ ౧౩॥

తా॥ మొదటిసంవత్సరమున యాబ్దికమునందు అయిదుదర్భలచేతను అటుపిమ్మట ప్రతిసంవత్సరమున పెట్టబడు అబ్దికమున యేడుదర్భలచేతను తీర్థశ్రాద్ధము మహాలయములయందు తొమ్మిదిదర్భలచేతను కూర్చను కట్టవలయును.

శ్లో॥ ప్రథమాబ్దేపంచదర్భైః ప్రత్యబ్దేసప్తభిస్తథా।
తీర్థేమహాలయేచైవ నవదర్భైస్తుకూర్చకః॥ ౧౪॥

తా॥ భార్యాగ్ని లేనివాఁడును భార్యగలవాఁడునైనవాఁడు అగ్నిహోత్రమునందు జేయ దగిన క్రియలు పితృస్థాన నిమంత్రితుఁడైన బ్రాహ్మణుని హస్తమునందు హోమముచేయ వలయును. బ్రహ్మచారియు భార్యావిహీనుఁడును విశ్వేదేవస్థాన నిమంత్రితుఁడగు బ్రాహ్మణుని హస్తమునందు హోమముచేయవలయును.

శ్లో॥ అనగ్నిర్బ్రహ్మచారీచ శ్రాద్ధంకుర్వీతపార్వణం।
పితృభిస్సమనుజ్ఞాతో వైశ్వదేవేతుహూయతే। ౪౯॥
హుత్వాదేవకరేనగ్నిశ్శేషంపిత్ర్యేగ్నికేపచేత్।
సాహాస్మృతాశ్శేషభాజో విశ్వేదేవాఃపురాణగైః॥ ౫౦॥

తా। అగ్నిహోత్రములేనివాఁడును బ్రహ్మచారియునగువాఁడు శ్రాద్ధమును పార్వణముక్తముగా నాచరింపుచు పితృస్థానీయభోక్తచేననుజ్ఞనుబొంది విశ్వేదేవస్థానమందుండిన బ్రాహ్మణుని హస్తమునందు హోమముసేయవలయును. ఇట్లుభార్యాగ్ని లేనివాఁడు విశ్వేదేవునిహస్తమునందు హోమముచేసి మిగిలినది పితృపాత్రయందుంచవలయును. ధర్మశాస్త్రజ్ఞులు శేషమును విశ్వేదేవతలు పొందతగినవారని చెప్పిరి.

శ్లో॥ కుశైరాజ్యంగృహీత్వాతు మూర్ధానందివఇత్యృచా।
దైవపూర్వాణిపక్వాని భాజనాన్యభిఘారయేత్॥ ౫౧॥

తా॥ ఆజ్యమును దర్భలనుంచి "మూర్ధానందివ" అను మంత్రము నుచ్చరింపుచు పాత్రాభిఘారము ముందు విశ్వేదేవస్థానమునందును పిమ్మట పితృస్థానమునందును జేయవలయును.

శ్లో॥ ఆమాస్విత్యాదికాన్మంత్రాన్ సూక్తానిచజపన్స్వయం।
సర్వైనైవతత్రాన్నాది విధినాపరివేషయేత్॥ ౫౨॥

తా॥ "ఆమాసు" ఈమొదలగు మంత్రములను సూక్తములను ఒదువుచు తాను సర్వముగా నన్నము మొదలగువానిని యథావిధిగా నుంచవలయును.

శ్లో॥ అన్నంచపాయసంభక్ష్యం ఘృతంచవ్యంజనాదికం।
సూపమంత్రేప్రదాతవ్యం సర్వంస్యాద్దేవపూర్వకమ్॥ ౫౩॥

తా॥ ముందుగా నన్నమును పిమ్మట పాయసము భక్ష్యములు నెయ్యి కూరలు మొదలగునవి చివరకు సూపమునుంచవలయును. ముందువిశ్వేదేవస్థానమునందును పిమ్మట పితృస్థానమునందు నుంచవలయును.

శ్లో॥ కర్తా వాప్యథవా పుత్ర శ్శిష్యో వా పరివేషయేత్।
శాకాదీన్ పురతో స్థాప్య భక్ష్యం భోజ్యంచ వామతః॥ ౫౪॥
మధ్యే చాన్నం ప్రతిష్ఠాప్య దక్షిణే ఘృతపాయసం।
నాపవిత్రేణ హస్తేన నచైకేన వినా కుశమ్॥ ౫౫॥
నాయసేనైవ పాత్రేణ శ్రాద్ధేషు పరివేషయేత్।

తా॥ తానుగాని, తనభార్యగాని, కుమారుఁడుగాని, శిష్యుఁడుగాని భోజనపదార్థముల నుంచఁగలయును. కూరలను ముందరను భక్ష్యములు భోజ్యములను ఎడమప్రక్కను నెయ్యి పరమాన్నము కుడిప్రక్కను నడుమ అన్నము నుంచవలయును. ఒక్కహస్తముతో గాని దర్భలు లేకుండా రిక్తహస్తముతో గాని, యినుపపాత్రలతో గాని శ్రాద్ధములయందు పదార్థములను వడ్డించకూడదు.

శ్లో॥ అన్నప్రశంసాసూక్తాని కర్తా వాన్యోపి వాచయేత్।
యది భోక్తాన్నసూక్తాని జపేచ్ఛ్రాద్ధం వినశ్యతి॥ ౫౬॥

తా॥ అన్నసూక్తములను కర్తగాని, యితరబ్రాహ్మణులు గాని, పఠించవలయును గాని, శ్రాద్ధభోక్తలు పఠించగూడదు. అలా పఠించినయెడల శ్రాద్ధము వ్యర్థమగును.

శ్లో॥ నజపేయుర్ద్విజా మంత్రా న్భోక్తారశ్శ్రాద్ధకర్మణి।
స్వాదోసూక్తం జపేయుస్తే నతు యద్వామదైవ్యకమ్॥ ౫౭॥

తా॥ శ్రాద్ధభోక్తలు శ్రాద్ధమందు మంత్రములను జదువగూడదు. స్వాదుసూక్తమునుమాత్రము పఠించవలయును.

శ్లో॥ ప్రేతశ్రాద్ధే సపిండే చ నజపేదన్నసూక్తకం।
తీర్థశ్రాద్ధే గయాశ్రాద్ధే నజపేత్పితృసూక్తకమ్॥ ౫౮॥

తా॥ ప్రేతశ్రాద్ధమునందు సపిండీకరణమునందు అన్నసూక్తమును పఠింపగూడదు. తీర్థశ్రాద్ధమునందు గయాశ్రాద్ధమునందు పితృసూక్తములను పఠింపఁగూడదు.

శ్లో॥ షోడశే మాసికే చైవ తీర్థే చైవ సపిండకే।
నిత్యశ్రాద్ధోదకుంభే చ పితృసూక్తాని వర్జయేత్॥ ౫౯॥

తా॥ షోడశమునందు మాసికమునందు తీర్థశ్రాద్ధమునందు సపిండీకరణమునందు నిత్యశ్రాద్ధమునందు ఉదకుంభశ్రాద్ధమునందు పితృసూక్తములను విడువవలయును.

శ్లో॥ కరశుద్ధిరపోశానం వికిరంపఙ్త్తివారణం।
చుళికశ్చవిసర్గశ్చ షడేతేపితృపూర్వకాః॥ ౬౦॥

తా॥ హస్తోదకము, అపోశనము, వికిరాన్నము, పఙ్త్తివారణము, చుళికము, విసర్జనము, ఈయారును పితృస్థానమునందు ముందుగా నాచరించి పిమ్మట విశ్వేదేవస్థానమునందు జేయవలయును.

శ్లో॥ చిత్రగుప్తబలిందద్యా న్ననిశిశ్రాద్ధకర్మణి।
యదికుర్యాత్సమూఢాత్మా రౌరవంనరకంవ్రజేత్॥ ౬౧॥

తా॥ రాత్రులయందు శ్రాద్ధమాచరించవలసినప్పుడు చిత్రగుప్త బలినియ్యగూడదు అజ్ఞానుడై యిచ్చెనేని రౌరవమను నరకమునుబొందును.

శ్లో॥ భుంజానాన్ శ్రావయేద్విప్రాన్ రక్షోహాన్ పితృలింగకాన్।
పురాణాదీనిమంత్రాణి విష్ణుసూక్తాన్ పితృస్తుతిం॥ ౬౨॥

తా॥ భోక్తలు భుజింపుచుండగా రాక్షస పరిహారము కొఱకు పితృసూక్తములు విష్ణుసూక్తములు మంత్రములు పురాణములు మొదలగు వానిని పఠియించవలయును.

శ్లో॥ అధిశ్రవణహీనంతు శ్రాద్ధంకుర్వీతమూఢధీః।
తదన్నంచాసురైర్భుక్తం తద్రసంసురయాసమం॥ ౬౩॥

తా॥ అజ్ఞానుడై శ్రాద్ధమునందు అధిశ్రవణము పఠింపజేయకుండెనేని అట్టియన్నమును రాక్షసులు భుజియించుదురు ఆశ్రాద్ధమునందు కల్పింపబడిన రసములు కల్లుతో సమానమైనవి.

శ్లో॥ బ్రాహ్మణైఃప్రోక్షయిత్వాన్నం గాయత్రీంసముదీరయేత్।
పరిషేచనమన్నస్య కారయేద్దేవపూర్వకమ్॥ ౬౪॥

తా॥ గాయత్రీమంత్రమును జదువుచు బ్రాహ్మణులన్నమును ప్రోక్షించవలయును అన్నపరిషేచనము విశ్వేదేవస్థానమునందు ముందుగా జేయుకలయును.

శ్లో॥ ఊర్ధ్వపుండ్రంత్రిపుండ్రంవా లలాటేయస్యదృశ్యతే।
కర్తుశ్చైవాథభోక్తుశ్చ నిరాశాఃపితరోగతాః॥ ౬౫॥

తా॥ కర్తయొక్కగాని భోక్తయొక్కగాని ముఖమునందు ఊర్ధ్వపుండ్రముగాని త్రిపుండ్రముగాని యుండెనేని గానినిజూచి పితృదేవతలు శ్రాద్ధమును విడిచిపోవుదురు.

శ్లో॥ రంగవల్ల్యాంకృతాం రేఖాం స్కంధేమాలాంద్విజస్యచ।
లలాటేతిలకంద్రుష్ట్వా నిరాశాఃపితరోగతాః॥ ౬౬॥

తా॥ గృహమునందు రేఖలుగా నలంకరింపఁబడిన ముగ్గును, బ్రాహ్మణులయొక్క మూపునపుష్పమాలికను ముఖమునందు అలంకారమును జూచి పితృదేవతలు ఆశవదలి గాని వెళ్ళిపోవుదురు.

శ్లో॥ తులసీబిల్వపత్రంచ రక్తపుష్పాణికేతకీం।
జాజీదర్శనమాత్రేణ నిరాశాఃపితరోగతాః॥ ౬౭॥

తా॥ తులసీదళములను మారేడుదళములను ఎఱ్ఱనిపుష్పములను మొగలిజాజి మొదలగు పుష్పములను జూచి నంతమాత్రముననే పితృదేతులాశారహితులై వెడలిపోదురు.

శ్లో॥ ఘంటానాదంవివాదంచ హుంకారంహాస్యరోదనే।
అవాచ్యవచనంశ్రుత్వా నిరాశాఃపితరోగతాః॥ ౬౮॥

తా॥ ఘంటాధ్వనిని కలహమును హుంకారమును పరిహాసవచనములను రోదనమును వచింపరాని మాటలను వినుటయును సంభవించెనేని పితృదేవతులాశారహితులై వెళ్ళిపోవుదురు.

శ్లో॥ భుఙ్క్తేయచ్ఛ్రాద్ధకృన్మర్త్యో యదిపఙ్క్త్యాద్విజన్మనాం।
సయాతినరకంఘోరం పితృభిస్సహమజ్జతి॥ ౬౯॥

తా॥ శ్రాద్ధమాచరించిన యాజమాని భోక్తలయొక్క సంపక్తిగాభుజించినయెడల నాడు వానిపితృదేవతులతోగూడ నరకమును పొందుచున్నాడు.

శ్లో॥ శ్రాద్ధపఙ్క్త్యాతుభుంజానో బ్రాహ్మణోబ్రాహ్మణంస్పృశేత్।
తదన్నమత్యజన్భుక్త్వా గాయత్ర్యష్టశతంజపేత్॥ ౭౦॥

తా॥ శ్రాద్ధమునందు పంక్తిలో బ్రాహ్మణులు భుజింపుచుండగా నొకబ్రాహ్మణుని మఱియొక బ్రాహ్మణుఁడు స్పృశించినేని యప్పుడుండినయన్నమును విడిచిపెట్టక భుజించి పిమ్మట నష్టోత్తరశతగాయత్రీజప మాచరించవలయును.

శ్లో॥ ఉచ్ఛిష్టలేపసంస్పర్శే ప్రక్షాళ్యాన్యేనవారిణా।
భోజనాంతేనరస్స్నాత్వా గాయత్రీత్రిశతంజపేత్॥ ౭౧॥

తా॥ ఉచ్ఛిష్టపదార్థముల స్పర్శకలిగినయెడల నితరమగు జలముచే కడిగికొని భోజనానంతరము స్నానముజేసి గాయత్రీమంత్రజపము మూడువందల పర్యాయములు జేయవలయును.

శ్లో॥ ఉచ్ఛిష్టోచ్ఛిష్టసంస్పర్శే స్పృష్టంపాత్రంవిసృజ్యచ।
సర్వాన్నంపూర్వవత్తిష్ఠ్వా భోజయేత్తుద్విజోత్తమా॥ ౭౨॥

తా॥ బ్రాహ్మణులు భుజియింపుచుండగా నన్యోన్యముచ్ఛిష్టము కలియుచుండగా నాయుచ్ఛిష్టపాత్రమును విసర్జించి తిరిగి మఱియొక విస్తరియుంచి దానిలో పూర్వము వలెనే సమస్తపదార్థములనుంచి యాబ్రాహ్మణుని భుజింపజేయవలయును.

శ్లో॥ నిమంత్రితస్తుయశ్శ్రాద్ధే నశ్యేద్వావ్యాధిపీడితః।
వమేద్వాభోజనంప్రాప్తే ద్విజమన్యంతుభోజయేత్॥ ౭౩॥

తా॥ భోక్తగా నియమింపబడినవాడు మృతినొందినను లేకవానికి రోగముసంభవించినను లేక భుజింపుచుండగా నన్నము వెళ్ళిపోయినను మరియొక బ్రాహ్మణుని పిలచి శ్రాద్ధమాచరింపవలెను.

శ్లో॥ ద్విజాలాభేతుజ్వలనే హువేదితియమోబ్రవీత్॥ ౭౪॥

తా॥ బ్రాహ్మణుఁడు దొరకని పక్షమున నగ్నిహోత్రములో హోమము జేయవలయునని యముఁడుచెప్పెను.

శ్లో॥ నిమంత్రితస్యవిప్రస్య భోజనేముఖనిస్సృతే।
తతోనలంసమాధాయ సర్పిషాచరుణాపివా॥ ౭౫॥
ప్రాణాదిపంచభిర్మంత్రైర్హుత్వాద్వాత్రింశసంఖ్యయా।

తా॥ నియమింపబడిన బ్రాహ్మణుఁడు వమనమును జేసికొనిన యెడల నగ్నిహోత్రమును స్థాపించి చరువునెయ్యి మొదలగువానితో హోమముజేసి పిమ్మట ప్రాణాది అయిదుమంత్రములచే ముప్పదిరెండుపర్యాయములు హోమమును జేయవలయును.

శ్లో॥ అకృతేపిండదానేతు భుంజానోబ్రాహ్మణోవమేత్।
పునఃపాకాత్తుకర్తవ్యం పిండదానంయథావిధి॥ ౭౬॥

తా॥ బ్రాహ్మణుఁడు భుజియింపుచుండగా పిండప్రదానము గావింపకమునుపు అన్నమును వెళ్లబోసికొనిన యెడల తిరిగిపాకముగావించి పిండప్రదానమును యథావిధిగా జేయవలయును.

శ్లో॥ అకృతేపిండదానేపి పితౄణుదివమేత్తదా।
పునఃపాకంప్రకుర్వీత శ్రాద్ధంకుర్యాద్యథావిధి॥ ౭౭॥

తా॥ పిండప్రదానము చేయకపూర్వము పితృస్థానమందుండిన భోక్తకు వమనము సంభవించినయెడల తిరిగిపాకముచేసి యథావిధిగా శ్రాద్ధమాచరింపవలయును.

శ్లో॥ పితృస్థానాం త్రయాణాంచ పితాచవమతేయది।
తద్దినేచోపవాసశ్చ పునశ్శ్రాద్ధం పరేహని॥ ౨౮॥

తా॥ పితృస్థానమునందు నియమింపబడిన ముగ్గురిలో తండ్రికిగా నియమింపబడిన బ్రాహ్మణుఁడు వమనముచేసికొనిన యెడల నాదినమందు కర్తయుపవాసముండి మరు నాఁడు యథావిధిగా శ్రాద్ధమాచరింపవలయును.

శ్లో॥ శ్రాద్ధవిఘ్నే ద్విజాతీనా మామశ్రాద్ధం ప్రకీర్తితం।
అమావాస్యాదినియతం మాససంవత్సరాదృతే॥ ౨౯॥

తా॥ శ్రాద్ధమునకు విఘ్నము సంభవించినప్పుడు ఆమశ్రాద్ధము చేయవచ్చును విఘ్నముసంభవించి తిరిగి పెట్టవలసివచ్చినప్పుడు అమావాస్యమాసము సంవత్సరము మొదలగు నియమములేవియులేవు.

శ్లో॥ సంక్రాంతిషువ్యతీపాతే యుగమన్వష్టకాసుచ।
పితాచేద్వమతేదర్శే పునశ్శ్రాద్ధంనకారయేత్॥ ౩౦॥

తా॥ సంక్రాంతి శ్రాద్ధములయందు వ్యతీపాతాది శ్రాద్ధములయందు యుగాది శ్రాద్ధములయందు మన్వాదులయందు దర్శాదులయందు నీమొదలగు శ్రాద్ధములందు పితృస్థానమునందు నియమింపబడిన బ్రాహ్మణుఁడు వమనమును చేసికొనిన యెడల తిరిగి శ్రాద్ధమాచరింప నక్కరలేదు.

శ్లో॥ పితామహాదీనాం బ్రాహ్మణోవమతేయది।
సర్వమన్నంసమాదాయ హువేదగ్నౌతులౌకికే॥ ౩౧॥
ప్రాణాదిపంచభిర్మంత్రైః కబళానాంప్రమాణతః।
ద్వాత్రింశదాహుతీర్హుత్వా శిష్టంకర్మసమాపయేత్॥ ౩౨॥

తా॥ పితామహప్రపితామహులస్థానమునందు నిమంత్రితులు విశ్వేదేవస్థానమందు నిమంత్రితులు అగు బ్రాహ్మణులలో నెవరైనను వమనము చేసికొనిన యెడల ఆయన్నము నంతయుతీసి లౌకికాగ్నియందు 'ప్రాణాయస్వాహా' అనునది మొదలగు నయిదు మంత్రములచే మనము భుజియించెడు కబళములపరిమితిగా ముప్పదిరెండు యాహుతులనుచేసి మిగిలినకర్మను సమాప్తిని పొందించవలెను.

శ్లో॥ వికిరంభువిదాతవ్య ముచ్ఛిష్టేభ్యష్షడంగుళమ్॥ ౩౩॥

తా॥ వికిరాన్నము నుచ్ఛిష్టపాత్రల సమీపమునందు ఆరంగుళముల పరిమితి నుంచవలయును.

శ్లో॥ శ్రాద్ధేషువికిరందత్వా యోనాచామేన్మతిభ్రమాత్।
పితరస్తస్యషణ్మాసం భవంత్యుచ్ఛిష్టభాజనాః॥ ౮౪॥

తా॥ ఎవరు శ్రాద్ధమునందు వికిరాన్నమునుంచి యాచమనమునుజేయక మఱచి పోవునో వానియొక్క పితృదేవతలారు మాసములపర్యంతము ముచ్ఛిష్టమును భుజియించు వారగుదురు.

శ్లో॥ ఉత్తరాచమనాత్పూర్వం పిండదానంభవేదిహ।
పశ్చాద్వాపిభవంత్యన్యే కేచిద్గృహ్యావిదోజనాః॥ ౮౫॥

తా॥ భోక్తలు భుజియించి యుత్తరాచమనముజేయక పూర్వమే పిండప్రదానమును జేయవలయునని కొందరు నుత్తరాచమనమయిన పిమ్మట పిండప్రదానము జేయవల యునని మఱికొందరు గృహ్యసూత్రవేత్తలును జెప్పిరి.

శ్లో॥ పాత్రాణాంబాహుమాత్రేణ పిండదానంవిధీయతే॥ ౮౬॥

తా॥ బాహుమాత్రమున భుక్తపాత్రలను చేతెడుదూరముగా పిండప్రదానము జేయ వలయును.

శ్లో॥ మాషాన్నంపాయసాన్నంచ భక్ష్యంభోజ్యాదికంచయత్।
యద్యద్భుక్తంద్విజైశ్శ్రాద్ధే సర్వంపిండార్థముద్ధరేత్॥ ౮౭॥

తా॥ అన్నము గారెలు పరమాన్నము మరియు భక్ష్యములు భోజ్యములు మొదలగునవి భోక్తలచే భుజియింపబడిన వనగా శ్రాద్ధపాకపదార్థములన్నియు పిండముల నిమిత్తమైయుంచవలయును.

శ్లో॥ మాషాస్సర్వత్రవైగ్రాహ్యా దైవేపిత్ర్యేచకర్మణి।
పిత్ర్యపిండేనచగ్రాహ్యా ఇత్యేవంకౌశికోబ్రవీత్॥ ౮౮॥

తా॥ దేవకర్మలయందు పితృకర్మలయందును మినుములుపయోగించవలయును పితృ పిండమునందు మినుములు కలియగూడదని కౌశికుడను మునీశ్వరుడుచెప్పెను.

శ్లో॥ ఏకోద్దిష్టేసపిండేచ కపిత్థస్యప్రమాణతః।
నారికేళసమంకుర్యాత్ప్రత్యబ్దేమాసికేపిచ। ౮౯॥
సంక్రాంతౌగ్రహణేచైవ కుక్కుటాండంప్రశస్యతే।
తీర్థేమహాలయశ్రాద్ధే గయాదావష్టకాసుచ॥ ౯౦॥

ఆమలకైర్యః ఫలైస్సమ్యం పిండదానే విధీయతే।
ప్రమాణహీనం యత్పిండం తత్పిండం నిష్ఫలం భవేత్॥ ౯౧॥

తా॥ ఏకోద్దిష్టము సపిండీకరణములయందు వెలగపండంత పరిమితిగల పిండములను, ప్రత్యాబ్దికము మాసికములయందు కొబ్బరికాయంతపరిమితిగల పిండములను, సంక్రాంతులయందు గ్రహణములయందు కోడిగ్రుడ్డు పరిమితిగల పిండములను, తీర్థశ్రాద్ధము మహాలయశ్రాద్ధము గయాశ్రాద్ధము మన్వాదులయందును, ఉసిరికాయ పరిమితిగల పిండములను జేయవలయును. దేనికెంతపరిమితిచెప్పెనో యావిధముగా పిండములుండనియెడల యాపిండములు వ్యర్థములేయగును.

శ్లో॥ శ్రాద్ధే వస్త్రాదికం చైవ విప్రేభ్యో దీయతే తథా।
పిండేభ్యోపి తథా దద్యా దన్యథా నిష్ఫలం భవేత్॥ ౯౨॥

తా॥ శ్రాద్ధమునందు బ్రాహ్మణులకు వస్త్రములు మొదలగునేవి యిచ్చిరో వాని నన్నియును పిండములయందుకూడ నుంచవలయును అలాయుంచని పక్షమున శ్రాద్ధము వ్యర్థమగును.

శ్లో॥ శ్వాజ్జాలమూషకస్పర్శే పిండే చ ద్విదళీకృతే।
పునః పిండః ప్రదాతవ్య స్తేనపాకేన తత్క్షణాత్॥ ౯౩॥

తా। పిండమును పిల్లి యెలుక మొదలగునవి స్పృశించినను లేక పిండము విడిపోయినను తిరిగి శీఘ్రముగా నాపాకములోని పదార్థములతోనే పిండమును జేసి పూర్తినొందించవలయును.

శ్లో॥ పాత్రాణి చాలయేచ్ఛ్రాద్ధే స్వయం శిష్యోథవా సుతః।
స్త్రీభిర్న చాల్యాద్బాలేన నాన్యజాత్యా కథంచన॥ ౯౪॥

తా॥ శ్రాద్ధమునందు భోక్తల పాత్రలను తానుగాని, శిష్యుడుగాని, కుమారుడుగాని తీసివేయవలయును స్త్రీలుగాని బాలురుగాని మరియొకవంశమునందు బుట్టినవారుగాని తీసివేయగూడదు.

శ్లో॥ అచాలయిత్వా పాత్రాణి స్వస్తి కుర్వంతి యే ద్విజాః।
నిరాశాః పితర స్తస్య శప్త్వా యాంతి పరాం గతిం॥ ౯౫॥

తా॥ ఉచ్ఛిష్టపాత్రలను తీసివేయక యేబ్రాహ్మణులైనను స్వస్తిచెప్పిరేని వారియొక్క పితృదేవతలు యజమానుని శపించి ఆశాశూన్యులై వెళ్లుదురు.

శ్లో॥ నదద్యాద్గోజవిప్రేభ్యో జలేనైవతునక్షిపేత్।
వికిరంతుద్విజోచ్ఛిష్టం భూమావాథాత్వాతునిక్షిపేత్॥ ౯౬॥

తా॥ వికిరపిండమును బ్రాహ్మణోచ్ఛిష్టమును గోవులకు మేకలకు యితరులకు నియ్యగూడదు జలమునందుంచ గూడదు భూమియందు గొయ్యిత్రవ్వి దానిలోనుంచి పూడ్చవలయును.

శ్లో॥ పిండాంస్తుగోజవిప్రేభ్యో దద్యాదగ్నౌజలేపివా।
ప్రక్షిపేదప్సువిప్రేభ్యః ద్విజోచ్ఛిష్టంనమార్జయేత్॥ ౯౭॥

తా॥ పిండములను గోవులకు మేకలకు బ్రాహ్మణులకు పెట్టవచ్చును జలములోనైన నుంచవచ్చును బ్రాహ్మణోచ్ఛిష్టమును తీసివేసి బాగుచేయవలయును.

శ్లో॥ అవశిష్టంతుయత్కించి దర్ఘ్యపాత్రస్థితంజలం।
పిండానాంపురతస్సించే దోంస్వధోచ్యతామిత్యపి॥ ౯౮॥

తా॥ అర్ఘ్యపాత్రలయందున్న జలము మొదలగునవియేమైనను కొంచముమిగిలియున్నయెడల పిండముల ముందరను "ఓంస్వధోచ్యతాం" అని యుచ్చరించి విడవలయును.

శ్లో॥ బ్రాహ్మణైస్సోక్షతాన్దత్తా నాశీర్వచనసంయుతాన్।
ధారయేచ్ఛిరసిస్వస్య స్యాచ్ఛ్రాద్ధేనప్రేతకర్మసు॥ ౯౯॥

తా॥ బ్రాహ్మణులచే నాశీర్వచనము జేసి యియ్యబడినశ్రేష్ఠములగు నాయక్షతలను ఆబ్దికములో నందరును శిరస్సున ధరింపవచ్చును. ప్రేతకర్మలయందు యజమానిగాక మిగిలినవారు ధరింపగూడదు.

శ్లో॥ పితృప్రసాదతోలబ్ధ్వా సంగృహ్యాస్వయమక్షతాన్।
ధారయేచ్ఛిరసిస్వస్య స్వగోత్రస్యాభివృద్ధయే॥ ౧౦౦॥

తా॥ పితృదేవతల యనుగ్రహమునుబొంది వారివలన నక్షతలను గ్రహించి తనవంశము వృద్ధికొరకు తానుశిరస్సున ధరించవలయును.

శ్లో॥ శ్రాద్ధంకృత్వాతుయోవిప్రో నభుంక్తేచకదాచన।
దేవాహవ్యంనగృహ్ణంతి కవ్యానిపితరస్తథా॥ ౧౦౧॥

తా॥ ఏబ్రాహ్మణుడైనను శ్రాద్ధమాచరించి యెప్పుడును భుజింప కుండునో వానియాశ్రాద్ధమునందియ్యబడిన హవ్యమును దేవతలు గ్రహింపరు. కవ్యమును పితృదేవతలు గ్రహింపరు.

శ్లో॥ కృత్వాతూపవసేచ్ఛ్రాద్ధం విధురోవిధవాపిచ।
శ్రాద్ధంకృత్వాగృహస్థస్తు నైవకుర్యాదుపోషణం॥ ౧౦౨॥
పితృశేషంసమశ్నీయా దేకాదశ్యానదుష్యతి॥

తా॥ (ఏకాదశిదినంబున) భార్యావిహీనుఁడు విధవయు శ్రాద్ధము నాచరించినచో యుపవాసమును జేయవలయును. గృహస్థుడగువాడు శ్రాద్ధముపెట్టి యుపోష్యముండగూడదు. పితృశేషమును ఏకాదశితిథిశ్రాద్ధంబున భుజించియేతీరవలెను.

వైష్ణవపక్షే॥ శ్లో॥ ఏకాదశ్యాం యదాశ్రాద్ధం ప్రత్యాబ్దంయదివాఽపి।
కార్యమేవహితచ్ఛ్రాద్ధ ముపవాసఃకథంభవేత్॥ ౧౦౩॥
ఉపవాసోయదానిత్యః శ్రాద్ధం నైమిత్తికంచ కేత్।
కృత్వాతూపవసేచ్ఛ్రాద్ధం శేషమాఘ్రాయనైచరేః॥ ౧౦౪॥

తా॥ వైష్ణవపక్షముగలవారికి యేకాదశీతిథియందు నాబ్దికము సంభవించిన యెడల నుపవాసమేలాగు ననగా? నిత్యనైమిత్తికశ్రాద్ధముల నాచరించి యన్నకణముల నాఘ్రాణించి యుపవాసము చేయవలయును. లేదనుపవాసముండి ద్వాదశీ దినంబున శ్రాద్ధముచేతురు.

శ్లో॥ కర్మప్రారంభమారభ్య భవేద్యావద్విసర్జనం।
యదిస్యాత్సూతకంమధ్యే నాస్తిసూతకమాతకమ్॥ ౧౦౫॥

తా। కర్మప్రారంభించినదిమొదలు బ్రాహ్మణవిసర్జనముపర్యంతముఈలోపుగా నెప్పుడైన జాతాశౌచ మృతాశౌచములువచ్చినట్లు తెలిసికొని యాసీమాంతమగు వరకు వారికేమియు నాశౌచములేదు.

శ్లో॥ మృతాశౌచేయదాశ్రాద్ధే మాతాపిత్రోర్మృతేహని।
ఉపవాసేచతాంబూలం దివారాత్రౌవిసర్జయేత్॥ ౧౦౬॥

తా। తల్లిదండ్రుల యాబ్దికదినమందును, మృతాశౌచమునందును ఉపవాసదినము నందును తాంబూలమును, పగలుగాని, రాత్రిగాని వేసికొనగూడదు.

శ్లో॥ పితృయజ్ఞాత్పరోధర్మః పితృయజ్ఞాత్పరంతపః।
పితృయజ్ఞాత్పరంకర్మ నచైవాస్తిహిభూతలే॥ ౧౦౭॥

తా। పితృయజ్ఞమునకంటె నితరమగు ధర్మము నితరమగు తపస్సు యితరమగు కర్మభూమియందు దెక్కడనులేదు.

తా॥ సంకల్పమునందు ఆసనమునందు పాద్యమునందు పిండప్రదానమునందు ఆచ్ఛాదమునందు తృణమునందు అన్నమును త్యక్తము చేయునపుడు ఆవాహనమునందు అక్షయ్యోక్తియందు తిలాంజనమునందు సంబంధము నామము గోత్రము రూపమును చెప్పవలయును.

శ్లో॥ ప్రాదేశమాత్రం దేవానాం మండలం చతురశ్రమం।
అరత్నిమాత్రం పిత్రర్థం ద్వయోర్మధ్యే షడంగుళమ్॥ ౨౮॥

తా॥ విశ్వేదేవతలకు పాదప్రక్షాళన చేయునట్టి మండలము సమయముగా చతురశ్రము గాను లాడి జేత పాడవు అంతియే వెడల్పునుండునట్లుగాను పితృదేవతల గురించిన మండలము గుండ్రముగాను జానెడు విశాలము గలదిగాను, ఈ రెండు మండలముల మధ్య నారంగుళముల వ్యవధియుండునట్లుగాను చేయుకలయును.

శ్లో॥ వినాపహోత్సవయజ్ఞేషు శ్రాద్ధే పైతు సర్వదా।
విప్రాణాముపవిష్టానాం పాదప్రక్షాళయోవ్యధః॥ ౨౯॥

తా॥ వివాహమునందు మఱియొక వైభవములందు యజ్ఞములయందు శ్రాద్ధములయందును బ్రాహ్మణులను కూర్చుండబెట్టి పాదప్రక్షాళనము చేయవలయును.

శ్లో॥ మండలాత్పశ్చిమే దేశే బ్రాహ్మణేష్వాగతేషు చ।
తిష్ఠత్స్వేవం విసృజేత్పాద్యం క్షాలనం మండలోపరి॥ ౩౦॥

తా॥ మండలములకు పడమటి ప్రదేశమునకు బ్రాహ్మణులను రప్పించి పాద్యమును విడిచి పిమ్మట మండలముపైని పాదములుండునట్లు చేసి పాదప్రక్షాళనము చేయవలయును

శ్లో॥ మండలాత్పూర్వభాగే దేవైః పితృభిశ్చోత్తరే।
కర్తా నైఋతే శానాన్యా మేనమాచమనం స్మృతమ్॥ ౩౧॥

తా॥ మండలమునకు తూర్పుభాగంబున విశ్వేదేవులును మండలమునకు నుత్తర భాగంబున పితృదేవతలును ఈశాన్యభాగంబున యజమానియును కూర్చుండి యాచమనము చేయవలయును.

శ్లో॥ స్వాగతం స్వస్తివచనం దక్షిణా చ ప్రదక్షిణా।
గోత్రనామాదిసమ్యగ్రాచ మండేతాన్యపి పితినా॥ ౩౨॥

తా॥ స్వాగతము, స్వస్తిపలుకుట, దక్షిణనిచ్చుట, ప్రదక్షిణము చేయుట, గోత్రమునుచ్చరించుట, అర్ఘ్యమునిచ్చుట, ఈయారును పితృస్థానమునందును సవ్యముగా నే యాచరింపవలయును.

శ్లో॥ నిపాత్యదక్షిణంజాను దేవాన్పరిచరేత్సదా।
పిత్యాణాంపరిచర్యాతు వామజానునిపాతనాత్॥ 33॥
ప్రదక్షిణంతుదేవానాం పిత్యాణామప్రదక్షిణా।
పిత్యాణాంద్విగుణాభుగ్నా దర్భాదైవేబుజుత్వగాః॥
దైవేతూదఙ్ముఖఃకర్తా పిత్రేస్యాద్దక్షిణాముఖః॥ 34॥

తా॥ విశ్వేదేవస్థానమునందు జేయఁదగినక్రియలను కుడిమోకాలునువంచియు ప్రదక్షిణమగునట్లుగా నాచరింపవలయును. పితృస్థానమునందు జేయఁదగినక్రియలను ఎడమమోకాలునువంచి యప్రదక్షిణమగునట్లుగా జేయవలయును. పితృస్థానమం దుపయోగింపబడు దర్భలు ద్విగుణముగాను వంచబడియుండునట్లుగాను, విశ్వేదేవస్థానమందుపయోగింపఁబడు దర్భలు తిన్నగానుండునట్లును। జేయవలయును. విశ్వేదేవస్థానమునందు పూజాదికమాచరించునపుడు త్తరాముఖుండుగాను పితృస్థానమునందుండునపుడు దక్షిణాభిముఖుండుగాను కర్తకూర్చుండవలయును.

శ్లో॥ ద్వాభ్యామేవతుపర్ణాభ్యా మర్ఘ్యపాత్రాణిపైతృకే।
సపిండీకరణేప్రేత కార్యేష్వేకేనచైవహి॥ 35॥

తా॥ ఆబ్దికాదులయందు నర్ఘ్యపాత్రములను రెండుగూరాకులచేత జేయవలయును. సపిండీకరణమునందు మఱియు నితరములగు ప్రేతకార్యములందు నొక్కొక్కయాకుతోనే యర్ఘ్యపాత్రముల జేయవలయును.

శ్లో॥ పవిత్రమంగుళౌకృత్వా నదద్యాద్గంధలేపనం।
దీయతేయదిమూఢాత్మా రౌరవంనరకంవ్రజేత్॥ 36॥

తా॥ పవిత్రమును వ్రేలియందుంచికొని గంధము నియ్యకూడదు. అట్లు తెలియక యిచ్చెనేని రౌరవమను నరకమును బొందును.

శ్లో॥ స్వధార్ఘ్యస్వస్తిసంపన్న గంధపుష్పతిలేషుచ।
ధూపదీపాదిదానేషు నామధేయాదినేష్యతే॥ 37॥

తా॥ స్వధా, అర్ఘ్య, స్వస్తి, సంపన్న, గంధ, పుష్ప, తిలలు, ఇత్యాదిప్రదేశములయందును ధూపము దీపము మొదలగునవి యిచ్చు సమయంబునను నామధేయము చెప్పనగత్యములేదు.

శ్లో॥ వాసాంసివాససీవాపి యోనదద్యాత్స్వశక్తితః।
పితరస్తస్యతద్వర్షం నగ్నాభవనసంశయః॥ 38॥

తా॥ అనేకవస్త్రములనుగాని రెండువస్త్రములనుగాని లేక యొకవస్త్రమును గాని యాబ్దికదినంబున భోక్తలకు నిక్యకుండిన యాతని పితృదేవతలు సంవత్సరపర్యంతము దిగంబరులై యుందురు.

శ్లో॥ పితౄన్సత్కృత్య వాసోభి ర్దద్యాద్యజ్ఞోపవీతకం।
యజ్ఞోపవీతదానేన వినా శ్రాద్ధంతునిష్ఫలమ్॥ ౩౯॥

తా॥ పితృదేవతలను మొదట వస్త్రములనిచ్చి పూజించి పిమ్మట యజ్ఞోపవీతము నియ్యవలయును. యజ్ఞోపవీతముల నియ్యకుండినేని యాశ్రాద్ధమువ్యర్థమగును.

శ్లో॥ కుర్వీతభోజనార్థంహి మండలానియథాక్రమం।
దైవికేచతురశ్రంతు పిత్రేవృత్తానియత్నతః॥ ౪౦॥

తా॥ బ్రాహ్మణభోజనము నిమిత్తమై వారివారికి చెప్పఁబడినరీతిగా మండలములను విశ్వేదేవస్థానమునందు చతురశ్రముగాను పితృస్థానమునందు గుండ్రముగా సేయవలయును.

శ్లో॥ క్షిపేద్దైవేయవాన్ దర్భాన్ పైతృకేసకుశాన్ తిలాన్।
మండలేదైవికేపాత్రే సౌవర్ణేరజతేన్యథా॥ ౪౧॥
తదభావేసుపర్ణాని భాజనానిన్యసేదథ॥

తా॥ విశ్వేదేవస్థానమునందు యవలను దర్భలను చల్లవలయుననియు పితృస్థానమునందు తిలసహితముగా దర్భలనుజల్లవలయుననియు చెప్పఁబడెను. విశ్వేదేవస్థానమునందు బంగారపు పాత్రయును, పితృస్థానమునందు వెండిపాత్రయును, మండలముల యందుంచవలయును. అవి సంభవించని పక్షంబున యోగ్యములగు యాకులతో కుట్టబడిన విస్తళ్లనుంచవలయును.

శ్లో॥ ఆగ్నేయాదిపరిస్తీర్య పితృపూర్వంతిలోదకైః।
కుశైస్తిలైర్భస్మనాద్భి ర్మధ్యేమధ్యేజలేనతు॥ ౪౨॥
కరశుద్ధింతతఃకుర్యా త్తత్తోయంమండలేక్షిపేత్॥

తా॥ పాత్రములనుంచుటకు ముందుగా స్థలశుద్ధి జేయవలయును. అప్పుడు పితృస్థానమునందు ముందుగా ఆగ్నేయదిక్కు మొదలుపెట్టి దర్భలు తిలలు భస్మము మొదలగు వానితోఁగూడను జలమునుజల్లి స్థలశుద్ధి జేసి పిమ్మట జలముతో హస్తమును కడిగికొని యా జలమును పాదప్రక్షాళనముజేయఁబడిన మండలందు విసర్జించవలయును.

శ్లో॥ వైశ్వేదేవే వాయవ్యమారభ్య పరిషించేజ్జలేనచ।
కుశైః పాత్రయుశైచ్చైవ భస్మనాకరశోధనమ్॥ ౪౩॥

తా॥ విశ్వేదేవస్థానమునందు వాయువ్యదిక్కు మొదలిడి స్థలశోధనజేయుచుజలము దర్భలు యవలు మొదలగువానిని జల్లి శుద్ధి జేసి భస్మముతో కరశుద్ధి జేసి కొనవలెను.

శ్లో॥ అకృత్వా భస్మమర్యాదాం నకుర్యాత్పాణిశోధనం।
ఆసురంతద్భవేచ్ఛ్రాద్ధం పితౄణాంనోపతిష్ఠతే॥ ౪౪॥

తా॥ భస్మసహితముగా జలముతో హస్తశుద్ధిని జేసికొననియెడల నాశ్రాద్ధము రాక్షస శ్రాద్ధమని చెప్పఁబడును. పితృదేవతలును తృప్తినొందరు.

శ్లో॥ అన్వష్టక్యంచపూర్వేద్యుర్మాసిమాస్యథపార్వణం।
కామ్యమాభ్యుదయేష్టమ్యామేకోద్దిష్టమథాష్టమమ్॥ ౪౫॥

తా॥ ప్రతిమాసంబునను పార్వణ శ్రాద్ధమునాచరింపవలయును. పూర్వదినమందు అష్టకాశ్రాద్ధము నాచరింపవలయును అష్టమియందున కామ్యంబు నభ్యుదయకరమైన శ్రాద్ధము నాచరింపవలయును. యెనిమిదవదియేకోద్దిష్టముగా నాచరింపవలయును.

శ్లో॥ చతుర్ష్వాద్యేషుసాగ్నీనాం వహ్నౌహోమోవిధీయతే।
పిత్ర్యబ్రాహ్మణహస్తేస్యాదుత్తరేషుచతుర్ష్వపి॥ ౪౬॥

తా॥ అగ్నిహోత్రములుగలవారు అష్టకాశ్రాద్ధములలో మొదటినాలుగు శ్రాద్ధములయందు నగ్నిహోత్రములో హోమముజేయవలయును. మిగిలిననాలుగు శ్రాద్ధములయందు పితృస్థానమందు నియమింపఁబడిన బ్రాహ్మణ హస్తమునందు హోమముజేయవలయును. (అనఁగా హస్తమందుంచవలెను. ఋగ్వేదులు)

శ్లో॥ ప్రేతకార్యేషుసర్వేషు సపిండీకరణేతథా।
పాణావేవతుహోమంస్యాదన్యత్రాగ్నౌకరేపివా॥ ౪౭॥

తా॥ అన్నివిధములగు ప్రేతకృత్యములందును సపిండీకరణమునందును హస్తమునందేహోమముజేయవలయును. ఇతరశ్రాద్ధములయందు నగ్నిహోత్రంబునగాని హస్తమునందుగాని హోమముజేయఁదగును.

శ్లో॥ అనగ్నికస్సదారశ్చేదగ్నౌకర్మపితుఃకరే।
వైశ్వదేవకరేకుర్యాద్బ్రాహ్మచార్యకళత్రకః॥ ౪౮॥

ననుసరించి విభక్తులను చెప్పవలయును. విభక్తియు లింగమును దెలిసికొనక శ్రాద్ధమా చరించినేని హవ్యమును దేవతలు గ్రహింపరు. కవ్యమును పితృదేవతలు గ్రహింపరు.

శ్లో॥ ఇష్టిశ్రాద్ధే దక్షక్రతూ సంకీర్త్యౌ వైశ్వదేవకౌ।
నాందీముఖే సత్యవసూ సాపిండ్యే కాలకామకౌ॥ ౧౨॥
పురూరవార్ద్రవౌ చైతౌ పార్వణే సముదాహృతౌ।
హేమశ్రాద్ధే ధనురుచీ తీర్థే ధురివిలోచనౌ॥ ౧౩॥
ఏకోద్దిష్టే రుద్రసంజ్ఞో విశ్వేదేవాస్త్రయోదశ।
ప్రేతశ్రాద్ధం సోదకుంభం నిత్యశ్రాద్ధమదైవికం।
ఏకోద్దిష్టం పురాణంతు సదైవమితిచస్మృతమ్॥ ౧౪॥

తా॥ ఇష్టిశ్రాద్ధములయందు దక్షుడు, క్రతు, వులనియు నాందీ శ్రాద్ధమునందు సత్య, వసు, వులనియు సపిండీకరణమున కాల, కాముడు, లనియు ప్రత్యాబ్దికమునందు పురూరవ, ఆర్ద్రవులనియు హిరణ్యశ్రాద్ధంబున ?ను, ?చు, లనియు తీర్థశ్రాద్ధమునందు ధురివిలోచను, లనియు ఏకోద్దిష్టమునందు రుద్రుండును, అనియు విశ్వేదేవతులు పదముగ్గురుగా నేర్పడియుండిరి. ప్రేతశ్రాద్ధము జలకుంభసహితముగాను, నిత్యశ్రాద్ధము విశ్వేదేవరహితముగాను, ఏకోద్దిష్టము విశ్వేదేవసహితముగా నాచరింపవలయును.

శ్లో॥ సంబంధం ప్రథమంబ్రూయా న్నామగోత్రమనంతరం।
పశ్చాద్రూపం విజానీయా త్క్రమఏష సనాతనః॥ ౧౫॥

తా॥ ముందుగా సంబంధమును చెప్పవలయును. పిమ్మట పేరును తర్వాత గోత్రమును అనంతరము రూపము నీప్రకారము క్రమముగా జెప్పవలయునని పూర్వాచారమైయున్నది.

శ్లో॥ శర్మేతి బ్రాహ్మణస్యోక్తం వర్మేతి క్షత్రసంశ్రయం।
గుప్తదాసాత్మకం నామ ప్రశస్తం వైశ్యశూద్రయోః॥ ౧౬॥

తా॥ బ్రాహ్మణులకు శర్మ అనియు క్షత్రియులకు వర్మ అనియు వైశ్యులకు గుప్త అనియు శూద్రులకు దాస అనియు ఆబ్దికంబులయందు వారివారి విధ్యుక్తప్రకారం జరుపుకొనదగును.

శ్లో॥ సంకల్పేచాసనేపాద్యే పిండేచాచ్ఛాదనేక్షణే।
అన్నేచావాహనాక్షయ్యే వైలేపస్యాదంజనేపిచ॥
సంబంధనామగోత్రాణి రూపాన్యేవానువాదయేత్॥ ౧౭॥

శ్లో॥ తిష్ఠన్కుర్యాదుపస్థానం దేవతాభ్యఇతిక్రమాత్ ।
నమఇత్యాదిభిర్మంత్రైస్సవ్యేనైవద్విజస్తుతౌ॥ ౧౫॥

తా॥ "దేవతాభ్యః పితృభ్యశ్చ" అనియు "నమస్స్వధాయైస్వాహాయై" అనునట్టి మంత్రములచే బ్రాహ్మణస్తోత్రమును జేయునప్పుడు నిలుచుండి సవ్యముగానే ప్రార్థనమును జేయవలయును.

శ్లో॥ షష్ఠీవిభక్త్యాసంకల్పః క్షణశ్చాఽక్షయ్యకర్మచ।
షష్ఠ్యా వాస్యాచ్చతుర్థ్యావా సనదానంద్విజాతయే॥ ౧౬॥
ద్వితీయయావాహనంస్యాద్ద్వివిభక్తిస్తుచతుర్థికా ।
అన్నదానేపిండపూజా స్వధాస్వస్తీతివాచనే ॥ ౧౭॥
పిండదానేతుసంబుద్ధిర్యేచత్వేత్యాదితఃపురా।
తతఃపరంచతుర్థీచేత్యుభయంసర్వసమ్మతం॥ ౧౮॥
శేషాణిసర్వకర్మాణి సంబుద్ధ్యంతేయథాక్రమమ్।
ఇదంతేవాఇదంవోవా ప్రయుజ్యైవసమాచరేత్॥ ౧౯॥

తా॥ సంకల్పము, క్షణమునిచ్చుట, అక్షయ్యమునుడుగుట, ఇవి షష్ఠీవిభక్తిపూర్వకముగా నాచరింపవలయును. షష్ఠీవిభక్తిగాని, చతుర్థీవిభక్తిగాని యాసనమునిచ్చునప్పుడు చెప్పవలయును. ద్వితీయావిభక్తి జెప్పి యావాహనమును జేయవలయును. అన్నమును త్యక్తముజేయునపుడు చతుర్థీవిభక్తి చెప్పవలయును. పిండములపూజించు నపుడు స్వధాస్వస్తులను చెప్పునపుడు సంబోధనము చెప్పవలయును. పిండప్రదానసమయంబున "యేచత్వామను" అను వాక్యమునకు పూర్వముసంబోధనయు నటుపిమ్మట చతుర్థీవిభక్తియు జెప్పవలయునని పెద్దలందరి యభిప్రాయమైయున్నది. మఱియు నింక మిగిలిన సమస్తక్రియలు సంబోధనయే చెప్పవలయును. 'ఇదంతే' అని గాని 'ఇదంవో' అనిగాని యెచ్చట యెట్లుపయోగించునో యావిధముగా ప్రయోగింపఁదగును.

శ్లో॥ అన్నదానేవిశేషస్స్యాద్దాదౌసంబుద్ధిరుచ్యతే।
ప్రథమాంతచతుర్థీస్స్యాద్యథాలింగంవిభక్తితః॥ ౨౦॥
విభక్తిలింగాన్యజ్ఞాత్వా శ్రాద్ధంయదిసమాచరేత్ ।
హవ్యందేవానగృహ్ణంతి కవ్యంచపితరస్తథా॥ ౨౧॥

తా॥ అన్నమును త్యక్తమును జేయునపుడు మొదటసంబోధనయు పిమ్మట ప్రథమావిభక్తియు తర్వాత చతుర్థీవిభక్తియునని విశేషముకలదు గాన ఆయాలింగముల